
విజయం
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
పేజీలు : 08
అక్షర సమరానికి నాంది..
శుక్రవారం /జూన్ 30 / 2023
https://vijayamdaily.com





# రేపు గ్రూప్-4 పరీక్ష

- పరీక్షకు హాజరుకానున్న 49,781 మంది అభ్యర్థులు
- జిల్లాలో 163 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు
- భారీగా ఏర్పాట్లు.. పటిష్ట బందోబస్తు
- రెండు సమయాల్లో పరీక్షలు రాసే విధంగా ఏర్పాటు
- పరీక్ష కేంద్రంలో గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలన్న కలెక్టర్
- సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఉండవన్న కలెక్టర్

వివరాలు 03లో..

ఖమ్మం, జూన్ 29 (విజయం న్యూస్):

జూలై -1న ఉదయం 10 గంటల నుండి 12-30 గంటల వరకు , మధ్యాహ్నం 2-30 నుంచి 5 గంటల వరకు నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో, ముందస్తుగా పరీక్షా సెంటర్లకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 9-45 వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి 2-15 గంటల వరకు పరీక్షా సెంటర్ లోనికి అనుమతి ఉంటుందని, సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని, అభ్యర్థులు తమ వెంట ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకొని రావద్దని, ఒరిజినల్ హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ వ్యాలిడిటి ఫోటో ఐ.డి. గుర్తింపు కార్డ్ (ఆధార్ కసర్డ్, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్ లేదా ఏదేని ఫోటో గుర్తింపు కార్డు) తీసుకొని రావాలని సూచించారు.

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి..

## లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో మంత్రి పువ్వాడ ప్రత్యేక పూజలు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా ప్రధాన ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా ప్రధాన ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం(గుట్ట)లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళ తాత్వికులకు మంత్రి పువ్వాడ సాష్టాంగ నమస్కారాలు చేసి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆలయం కమిటీ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన అర్చకులకు నూతన సంప్రదాయ వస్త్రాలకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోలి వెంకటేశ్వర్లు (చిన్న), కార్పొరేటర్ బుడిగం శ్రీను, పొన్నం వెంకటేశ్వర్లు, వీరయ్యా, చంద్రకాంత్, రోహిత్, చిన్ని మధు తదితరులు ఉన్నారు.

# పాలేరు ప్రజల ఓట్లను అమ్మేసిన ఎమ్మెల్యే



- రాజీనామా చేసి వెళ్తే మొగోడు అయ్యేవాడు
- ఏసీపీ అస్తులేంటో..? ఇక్కడికి ఎట్లొచ్చిండో తెలుసు
- పద్దతి మార్చుకోకపోతే మేము పద్దతి తప్పాల్సి వస్తుంది
- పెండింగ్ ప్రాజెక్టులపై చర్చకు నేను రెడీ
- దమ్ము, ధైర్యం ఉంటే బిఆర్ఎస్ పాలకులు రావాలని భట్టి సవాల్
- జూలై2న ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలిరండి

వివరాలు 02లో..

(కూసుమంచి-విజయం న్యూస్)

పాలేరు నియోజకవర్గ ప్రజల ఓట్లను కాంట్రాక్టుల కోసం కేసీఆర్ వద్ద ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అమ్మేశాడని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విలువలను తాకట్టు పెట్టాడని సీఎల్పీనేత భట్టి విక్రమార్క ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో ఇందిర, రాజీవ్ సాగర్ ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయితే 10 సంవత్సరాలు కావస్తున్న మిగతా 20% పనులు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. రూ.1500 కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్టు పూర్తయి నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందేది. కానీ ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో రూ.25 వేల కోట్ల రూపాయలకు పెంచి పది సంవత్సరాలు కావస్తున్న ఒక్క ఎకరానికి

# తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేయండి



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

జూలై రెండవ తేదీన ఖమ్మం జిల్లాలో నిర్వహించనున్న తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి వర్యులు సంభాని చంద్ర శేఖర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కోరారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్లో గురువారం ఖమ్మం నియోజక వర్గ అన్ని డివిజన్ల అధ్యక్షులకు, కార్యకర్తలకు, ప్రస్తుత, మాజీ కార్పొరేటర్లకు

వివరాలు 02లో..

- మాజీ మంత్రి సంభాని చంద్ర శేఖర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- ఒకటో తేదీన ఖమ్మం నగరం చేరుకోనున్న భట్టి విక్రమార్క పాదయాత్ర
- 50 నుండి 60 వేల మందికి తగ్గకుండా జన సమీకరణ
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్
- రెండో తేదీన భారీగా భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభ
- సామాజిక తెలంగాణ నిర్మాణమే కాంగ్రెస్ ఎజెండ
- నగర కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం
- తెలంగాణ జన గర్జన ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జిగా విచ్చేసిన భాను ప్రకాష్ రెడ్డి

# పాలేరు ప్రజల ఓట్లను అమ్మేసిన ఎమ్మెల్యే

**మొదటి పేజీ తరువాయి..**

కూడా చుక్క నీరు ఇవ్వని బిఆర్ఎస్ వైఫల్యంపై చర్చకు నేను సిద్ధం. ఈ అంశంపై మాట్లాడడానికి దమ్ము, ధైర్యం ఉంటే బిఆర్ఎస్ పాలకులు చర్చకు రావాలని సవాల్ చేశారు. ఖమ్మం జిల్లాలో ఉన్న ఇందిర, రాజీవ్ సాగర్ మాత్రమే కాదు ఆదిలాబాద్ లో ఉన్న కొమరం భీం, ఆదిలాబాద్ లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మాణం చేసిన 63 చెరువుల నుంచి పంట పొలాలకు సాగునీరు వెళ్లడానికి కాలువలు తవ్వకుండా దున్నపోతుల్లాగా చూస్తున్నారా? అని ప్రశ్నించారు.ప్రాణహితను చంపేసి కాళేశ్వరం ప్రాజెక్టు తీసుకొచ్చి ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా? అని అడిగారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా బీఆర్ఎస్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గిరిజనులకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం వారిని అడవి నుంచి ఖాళీ చేయించే కుట్ర చేస్తుందని, సింగరేణి బొగ్గు బావులను ప్రైవేటు వ్యక్తులకు అమ్మకానికి పెట్టారని తెలిపారు. 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ లక్ష్యాలు నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వం, ఏం పథకాన్ని సక్రమంగా అమలు చేయలేదన్నారు. అభివృద్ధి



అంటే కాంగ్రెస్ హయాంలో వేసిన రోడ్ల మధ్యన డివైడర్లు కట్టి, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి, కలర్లు వేస్తే అభివృద్ధి అవుతుందా? అని ప్రశ్నించారు. అభివృద్ధి అంటే నాగార్జున్ సాగర్ లాంటి ప్రాజెక్టులు కట్టాలి స్పాంజ్ ఐరన్ కంపెనీలు తీసుకురావాలని, సింగరేణి సంస్థ ద్వారా లక్షల మందికి ఉపాధి కల్పించాలని, కొత్త పవర్ ప్రాజెక్టు సంస్థలు తీసుకురావాలని, ఇండ్లు లేనివారికి ఇండ్లు, కొలువులు, విద్య, వైద్యం, ఉద్యోగాలు లేని యువతకు స్వయం ఉపాధి ద్వారా రుణాలు ఇచ్చి వారి జీవన ప్రమాణాలు పెంచడం నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏంటి? 10 ఏండ్ల పరిపాలనలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేశారా? కొత్త పరిశ్రమ తీసుకువచ్చారా? కొత్తగా కొలువులు ఇచ్చారా? బిఆర్ఎస్ చేసింది ఏమీ లేదు గుండు సున్నా అని, పాలేరు నియోజకవర్గ ప్రజల ఓట్లను కాంట్రాక్టుల కోసం కేసీఆర్ వద్ద ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అమ్మేశారని అన్నారు. కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళితే మొగోడిలాగా ఉండేదన్నారు. గతంలో పాలేరు నుంచి శాసనసభ్యులుగా గెలిచిన సంభాని చంద్రశేఖర్, రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి లాంటి నేతలు ఏనాడు ప్రజల ఓట్లను కందల ఉపేందర్ రెడ్డి లాగా అమ్ముకోలేదని విమర్శించారు. వారు పాలేరుకు నాగార్జునసాగర్ జలాలు తీసుకొచ్చేలా చేశారని, ఇండ్లు లేని పేదలకు ఇల్లు ఇప్పించారని, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని, పాలేరు ప్రజలు తలెత్తుకొనే విధంగా పనిచేశారని కొనియాడారు. కానీ, కందాల ఉపేందర్ రెడ్డి కాంట్రాక్టుల కోసం కేసీఆర్ కాళ్ళ వద్ద మోకరిల్లిన ప్రజాస్వామ్య ద్రోహి ఆయన అని ఆరోపించారు. కందాల ఉపేందర్ రెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలపై కేసులు పెట్టిస్తావా? నాలుగు నెలలు ఆగితే నిన్ను నీ పార్టీని పాలేరు ప్రజలు బంగాళాఖాతంలో పడేస్తారని పేర్కొన్నారు. ప్రజలతో రాళ్లు వేయించుకునే దుస్థితి తెచ్చుకున్నందుకు కందాల ఉపేందర్‌రెడ్డి సిగ్గుపడాల్సింది పోయి, అధికారం ఉందని పోలీసులతో కేసులు పెట్టిస్తావా?, కూసుమంచి పాదయాత్ర వేదిక నుంచి ఏసీపి ని హెచ్చరిస్తున్నా... ఇది ప్రజాస్వామ్య రాష్ట్రం. పోలీస్ రాజ్యం కాదన్నారు. ఏసిపి మీరు ఎక్కడి నుంచి వచ్చారో తెలుసు. మిమ్మల్ని ఎవరు తీసుకొచ్చారో తెలుసు, మీ ఆస్తులు తెలుసని, ప్రజలే మీ సంగతేమిటి చూస్తారని అన్నారు. మీరు పోలీస్ మాన్యువల్ ప్రకారంగా పనిచేయకుండా సంఘవిద్రోహ శక్తులను అరెస్టు చేసినట్లు అర్ధరాత్రి మండల కాంగ్రెస్ నాయకులు ఇంటికి ఎలా వెళ్తావని ప్రశ్నించారు. మీలాంటి పోలీసుల గురించి చిట్టా రాస్తున్నాం, కాంగ్రెస్లో అధికారంలోకి రాగానే చట్ట ప్రకారంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలీస్ వ్యవస్థ రాజకీయ వ్యవస్థ అయితే ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని, మీలాంటి పోలీసుల గురించి ఇటీవల సీఎం కేసీఆర్ కు లేఖ రాశానని గుర్తు చేశారు. అధికార మదం తలకెక్కితే ఆ మదాన్ని దించడానికి ఆదిలాబాద్ నుంచి కదం తొక్కుతూ ఖమ్మం వరకు వస్తున్నది పీపుల్స్ మార్చ్ అని సూచించారు. పాలేరు ప్రజలకు విజ్ఞప్తి.... ప్రజాస్వామ్యాన్ని కాపాడండి. మీ ఓటుకు విలువ ఇచ్చే వారిని ఎన్నుకోండి. మీ ఓటును మీ నమ్మకాన్ని అమ్ముకునే ప్రజాప్రతినిధులను గ్రామాల్లోకి రానివ్వొద్దని కోరారు.తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జూలై రెండున ఖమ్మంలో నిర్వహించే జనగర్జన సభకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవుతున్నారు. ఇదే సభలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరిక ఉంటుంది. ఈ సభను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున ప్రజలు కదలి రావాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేయండి

**మొదటి పేజీ తరువాయి..**

రఘునాథ పాలెం మండల నాయకులతో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ..అడవుల్లో వాగులు వంకలు దాటుతూ నిప్పులు కురుస్తున్న ఎండల్లో అకాల వర్షాలు గాలి దుమరాలు వడగాల్పులను అధిగమిస్తు పేరు పేరునా ప్రజల్ని పలకరిస్తూ కన్నీళ్ళతో వచ్చిన వారికి భరోసా కల్పిస్తూ సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మొదలు పెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు దశకు చేరుకుందని అన్నారు. రాహుల్ గాంధీ హత్ సే హత్ జోడో యాత్ర ఇచ్చిన స్ఫూర్తితో సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టి విజయవంతంగా ముగించనున్నారని తెలిపారు. ఈ ముగింపు సభ ను కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు అత్యధిక మంది పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...సామాజిక తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా బోధ్ నియోజక వర్గంలో పిప్పిరి మండలంలో మార్చ్ నెలలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొదలు పెట్టిన విషయం అందరికి తెలిసిందే అని అన్నారు.సుమారు 110 రోజులు, 1350 కిలోమీటర్లు, 37 రోజులు సాగిన యాత్ర రెండవ తేదీతో ఖమ్మం నియోజక వర్గంలో ప్రవేశిస్తుందని తెలిపారు.నీళ్ళ కోసం, నిధులు కోసం,నియామకాల కోసం, ఆత్మ గౌరవం కోసం తలెత్తుకు జీవించే అవకాశాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు తెలంగాణలో ఆ లక్ష్యాలు ఎక్కడా నెరవేరలేదని అన్నారు.భూమి కోసం భుక్తి కోసం భానిస సంకెళ్ళు నుంచి విముక్తి కోసం దశాబ్దాల తరబడి పోరాటాలు చేసి సాధించుకున్న భూమి హక్కును సైతం హరిస్తున్న పాలకుల దమన నీతిని ప్రస్నిచెందుకు అణగారిన అట్టడుగు వర్గాలకు భరోసా కల్పించేందుకు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పేరుతో మహా యజ్ఞానికి నాంది పలికారని అన్నారు. ఈ జన నేతకు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో 50 నుండి 60 వేల మందికి తగ్గకుండా పుల వర్షంతో భారీగా స్వాగతం పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నాయకత్వం హాజరు అవుతారని తెలిపారు. ఖమ్మం నియోజక వర్గ అన్ని డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, రాఘునాథ పాలెం మండల నాయకులు భారీగా జన సమీకరణ చేసి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలం ఏంటో ప్రత్యర్థులకు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్ లు మలిదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లాకావాత్ సైదులు, రెంటల ప్రసాద్, సుధాకర్, అబ్బాస్ బెగ్, గడ్డికొప్పుల ఆనందరావు, బాతుల సుధాకర్, పల్లెబోయిన భారతి చంద్రం, మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ, పసుపులేటి దేవేందర్, చోటే బాబా, డివిజన్ అధ్యక్షులు, అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, ఎంపిటిసి లు, సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులతో మంత్రి అలయ్ బలయ్

## ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ


## ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

పవిత్రమైన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం గోల్ల గుడెం ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో మంత్రి పువ్వాడ పాల్గొని వారితో పాటు నమాజ్ ఆచరించారు. ఈ సందర్భంగా వారికి ఆత్మీయ ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికి అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని అభిలషించారు. త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. బక్రీద్ పుణ్యఫలంతో రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కోరుకున్నారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నిమగ్నమైన ప్రజలు నేడు వేడుకను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

# ఎంపీ నామ గొప్ప మానవతావాది

- పేదలకు నామ వెన్నుముక
- పార్లమెంట్లో తెలంగాణ సత్తా చాటుతున్న నామ
- సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం
- కేసీఆర్ దేశానికి ప్రధాని కావాలి
- ఖమ్మం పార్లమెంట్ పరిధిలో 57 మందికి మంజూరైన రూ.22,51,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాములునాయక్



**ఖమ్మం, జూన్ 29(విజయం న్యూస్):**

కష్టాల్లో పేదలకు వెన్నుదన్నుగా ఆలంబనగా నిలుస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఎంపీ నామ నాగేశ్వరరావు గొప్ప మానవతావాది అని వైరా శాననసభ్యులు లావుడ్యా రాములు నాయక్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో వైరా, అశ్వారావుపేట, మధిర, పాలేరు, సత్తుపల్లి నియోజకవర్గాలకు చెందిన 57 మందికి మంజూరైన రూ. 22,51,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ఖమ్మం ఎంపి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే నల్లమల, కూరాకులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ మానవత్వం పరిమళించిన గొప్ప నాయకుడు ఎంపీ నామ అని కొనియాడారు. ప్రజల ఆశీర్వాదంతో మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంటుకు పంపిస్తే తెలంగాణ సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని పార్లమెంట్ సాక్షిగా కడిగిపారేస్తున్నారని అన్నారు. ఎన్నో సమస్యలపై కేంద్రాన్ని ప్రశ్నించి, ఎండగట్టి, తెలంగాణ సత్తా చాటారని అన్నారు. ఒక వైపు ఎంపీగా మరో వైపు నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలతో ప్రజల ప్రేమాభిమానాలు చూరగొన్న ఎంపీ నామకు రానున్న కాలంలో మరింత అండగా ఉండి, బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలో వినూత్న సంక్షేమ పథకాలతో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా దూసుకుపోతుందన్నారు. 9 ఏళ్ల పాలనలో తెలంగాణాను దేశంలోనే అగ్రగామిగా చేసిన సీఎం కేసీఆర్ రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టడడం ఖాయమని రాములు నాయక్ స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింపజేసిన ఘనత కేసీ ఆర్ కే దక్కుతుందన్నారు. ఒంటరి మహిళలకు ఫించన్ ఇచ్చి వారి ఆత్మ గౌరవాన్ని మరింతగా పెంచారన్నారు. రైతుబంధు, రైతు బీమా, కంటి వెలుగు పథకాలు ప్రపంచంలో ఎక్కడా అమలులో లేవన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దోపిడీకి గురై, చిక్కి శల్యమైన తెలంగాణాను కేవలం 9 ఏళ్లలోనే కనీవినీ ఎరుగుని రీతిలో అభివృద్ధి చేసిన గొప్ప మహా నాయకుడు కేసీఆర్ అని, ఆయన తెలంగాణా జాతిపిత అని రాములు నాయక్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి, కేసీఆర్ ను మూడోసారి సీఎంగా చేసుకుని, మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. మూడోసారి కేసీఆర్ సీఎం కాకపోతే అభివృద్ధి అంతా ఆగిపోతుందని, మళ్ళీ తెలంగాణ వెనుకబడి పోతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యావత్ దేశం కేసీఆర్‌ను ప్రధానిగా కోరుకుంటుం దన్నారు. రానున్న ఎన్నికల్లో మూడోసారి కేసీఆర్ కు పార్టీలకతీతంగా ఓట్లు వేసి, గెలిపించుకోవాలన్నారు. మళ్లీ కేసీఆర్ వస్తేనే అద్భుత అభివృద్ధి జరుగుతుందని, ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు. రాజకీయాలకతీతంగా నామ నాగేశ్వరరావుకు అండగా ఉండి, కడుపులో పెట్టుకుని కాపాడుకోవాలన్నారు. తొలుత సాయిచంద్ మృతికి సంతాపం తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, వైరా జెట్పీటీసీ నంబూరి కనకదుర్గ, పార్టీ వైరా, కొణిజర్ల, బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, చిరంజీవి, చేబ్రోలు మల్లిఖార్జునరావు,టీఏసీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాయకులు పోట్ల శ్రీనివాసరావు, చెరుకుమల్లి రవి, మాధవరావు, తన్నీరు రవికుమార్, బంధం శ్రీనివాసరావు, ఉద్దండు, జి. మాధవరావు, మచ్చా బుజ్జి, బత్తుల శ్రీనివాసరావు, దేగల ఉపేందర్, చింతకాని మండలం గాంధీనగర్ సర్పంచ్ కె. లలిత, సోషల్ మీడియా వైరా ఇన్చార్జి ఎన్.నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు గ్రూప్-4 పరీక్ష

**మొదటి పేజీ తరువాయి..**

జిల్లాలో 163 పరీక్షా కేంద్రాలలో 49 వేల 781 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్ళే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపనున్నందున అభ్యర్థులు ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లు వెంట తీసుకొని రావద్దని అభ్యర్థులకు తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్ పై ఫోటో, సంతకం చెక్ చేసుకోవాలని, హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా లేని పక్షంలో గెజిటెడ్ అధికారి ధృవీకరించిన 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని రావాలని లేనిపక్షంలో పరీక్షకు హజరు కాలేరని జిల్లా కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ఓ.ఎం.ఆర్. షీట్ పై సూచనలు చదవాలని, ఓఎంఆర్ బబ్లింగ్ లో ఎలాంటి పొరపాట్లు చేయకూడదని, హాల్ టికెట్ నెంబర్, ప్రశ్నా పత్రం నెంబర్ సరిగ్గా నమోదు చేయాలని, ప్రశ్న పత్రంలో 150 ప్రశ్నలను సరి చూసుకోవాలని, 150 ప్రశ్నలు లేకపోతే వెంటనే ఇన్విజిలేటర్ కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా హాల్ లో ప్రతి అరగంటకు ఒకసారి బెల్ మోగుతుందని, చివరి 5 నిమిషాలను సూచిస్తూ వార్నింగ్ బెల్ మోగుతుందని, దీనికి అనుగుణంగా అభ్యర్థులు పరీక్ష రాయాలని కలెక్టర్ తెలిపారు. ఓఎంఆర్ షీట్ పై వైటనర్, ఎరెజర్, వివిధ రకాల ట్యాంపరింగ్ పాల్పడితే ఆ ఓఎంఆర్ షీట్ చెల్లదని, పరిక్షా కేంద్రాల్లో ఇతరులతో మాట్లాడటం, ఇతరులను డిస్టబ్ చేయకూడదని, పరీక్ష ముగిసిన తరువాత అభ్యర్థులు ఓఎంఆర్ షీట్ అప్పుజెప్పిన తర్వాత ఎడమచేతి బొటనవేలు థంబ్ ఇంప్రెషన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# లైసెన్స్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

## ఎసిపి రామానుజం

**ఏన్కూరు జూన్ 29(విజయం న్యూస్)**

లైసెన్స్ డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని కల్లూరు ఏసీపి రామానుజం కోరారు. గురువారం ఏసీపి స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను పంట దిగుబడి వచ్చేంతవరకు రైతుల తమ దగ్గరే ఉంచుకోవాలని సూచించారు. తద్వారా నష్టం జరిగితే పంట నష్టం పరిహారం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. తక్కువ ధరకు వస్తున్నాయని, లైసెన్స్ లేని వాళ్ళ దగ్గర విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోతున్నారన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఐ బాధావత్ రవి, పాల్గొన్నారు

# ఏన్కూరులో ఘనంగా బక్రీద్

**జూన్ 29(విజయం న్యూస్)**



మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదిన వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఏన్కూరు, గార్ల ఒడ్డు, రేపల్లెవాడ, బురద రాఘవాపురం, టీ ఎల్ పేట, తిమ్మారావుపేట, రాయ మాదారం తదితర గ్రామాల్లో ని మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. త్యాగని ప్రతిగా పిలవబడే బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ..

**చంద్రుగొండ, జూన్ 29(విజయం న్యూస్):**

మండల వ్యాప్తంగా బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. గురువారం తిప్పనపల్లి, చంద్రుగొండ గ్రామాల శివారులోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ...త్యాగాలకు, దాన, ధర్మాలకు ప్రతీక బక్రీదు పండుగ అన్నారు. ప్రతి యొక్కరు తాను సంపాదించిన దానిలో కొంత పేదలకు దానధర్మాల రూపంలో ఇతరులకు పంచాలన్నారు. తద్వారా సమాజంలో హెచ్చుతగ్గులు తగ్గుతాయన్నారు. తిప్పనపల్లి ఈద్గా వద్ద జరిగిన ముస్లింల ప్రత్యేక ప్రార్ధనలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.



# అభివృద్ధి అంటేనే ఎమ్మెల్యే అంటేనే అభివృద్ధి..

**అభివృద్ధి అంటేనే ఎమ్మెల్యే అంటేనే అభివృద్ధి..**

**నిరాదరణ ఆరోపణ లు చేస్తే సహించేది లేదు...**

**చంద్రుగొండ,జూన్ 29(విజయం న్యూస్):**

అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావుపై విమర్శలు చేయటం అర్ధరహితమని బిఆర్ఎస్ మండల కమిటి ముక్తకంఠంతో ఖండించింది. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల కమిటి నాయకులు మాట్లాడుతూ... ఎమ్మెల్యేపై పార్టీ నుండి బయటకు వెళ్లి పొంగులేటి వర్గం అంటూ చెప్పుకుంటూ ఇప్పుడు ఆరోపణలు చేయటం అర్ధరహితమన్నారు. పేదలకు అండగా ఉండే మెచ్చాను ఓడిస్తామని చెప్పటం,విడ్డూరంగా ఉందన్నారు. అన్నివర్గాలకు అండగా, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే ఇక చూస్తూ ఊరుకోబోమన్నారు. అభివృద్ధికి కేరాఫ్ చంద్రుగొండ మండలాన్ని తీర్చిదిద్దటం జరిగిందని, అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు వేయటం జరిగిందన్నారు. అర్ధంపర్ధం లేని ఆరోపణలు చేసి మండల ప్రజలను



తప్పుదోవపట్టించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావు (దారా బాబు), గుంపెన సోసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ గుగులోత్ రమేష్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, గూగుల్ శ్రీనివాస్ నాయక్, జక్కుల రాంబాబు, సయ్యద్ గఫర్ మియా, కాకా లక్ష్మయ్య, రామిశెట్టి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాలలో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్

**తల్లాడ జూన్ 29 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని పలు గ్రామాలలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పర్యటించారు. మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన తోట హనుమంతరావు శ్రీలత కుమార్తెలు యస్వింత, సారికల ఓణీల అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అదే గ్రామానికి చెందిన కొత్తపల్లి చుక్కమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి సత్యం దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరకు శ్రీనివాస్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్న రామకృష్ణ, తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాప సుధాకర్, వడ్డే రామారావు, దొడ్డ శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, కటికి కిరణ్, పైడిపల్లి రవి, రేగల రామారావు, తదితరులు పాల్గొన్నారు



## చిన్నారులను ఆశీర్వదించిన ఎంపీపీ దొడ్డ

**తల్లాడ జూన్ 29 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం బాలపేట గ్రామానికి చెందిన తోట శ్రీనివాసరావు-శ్రీలత దంపతుల కుమార్తెలు యశ్విత,సారిక లకు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం గురువారం అన్నారుగూడెం మహాలక్ష్మి కళ్యాణమండపం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారులను అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని అదేవిధంగా ఉన్నతమైన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.



## కొత్తపల్లి చుక్కమ్మకు నివాళులర్పించిన మువ్వా, కొండూరు

**తల్లాడ జూన్29 (విజయం న్యూస్)**

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి చుక్కమ్మ ఇటీవల మృతిచెందారు. బుధవారం ఆమె దశ దినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి కొండూరు సుధాకర్ హాజరయ్యారు. సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, నారపోగు వెంకట్, తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీనివాసరావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకూబ్ పాషా తదితరులున్నారు.

## నీలి యుద్ధ వీరుడు సాయి చందుకు అశ్రునివాళులర్పించిన జాతీయ మాల మహానాడు

**బూర్గంపహాడ్, జూలై 29(విజయం న్యూస్)**



తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్ అకాల మృతి పట్ల జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గం ఇంచార్జ్, బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవి వర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మండలంలోని సారపాక లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాల మహానాడు పట్టణ అధ్యక్షులు చెలికానీ శివరామకృష్ణ అధ్యక్షతన మలిదశ ఉద్యమకారుడు సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గం ఇంచార్జ్, బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ మాట్లాడుతూ ఉద్యమ కాలం నుంచి తెలంగాణ సమాజానికి తన పాటల ద్వారా ఎనలేని సేవలు అందించిన సాయిచంద్ మరణం తీరనిలోటని అన్నారు. ఈ భూమిపై పాట ఉన్నన్ని రోజులు ఆయన పేరు శాస్తంగా నిలిచిపోతుందన్నారు. తన ఆటపాటతో ప్రజల్లో నాడు ఉద్యమ స్ఫూర్తిని, నేడు అభివృద్ధి చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ బిడ్డ, ఉద్యమ గాయకుడు, ప్రజా కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి సాయి చందు ఆకస్మిక మరణం తీవ్ర బాధాకరమని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సాంబ, రమేష్, సంతోష్ పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి ప్రత్యేక పూజలో బీపీ నాయక్

**తల్లాడ జూన్29 (విజయం న్యూస్)**



తొలి ఏకాదశి పర్వదినాన వైరా రూరల్ మండలం పులిగుట్ట స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్. ఈవో, ఆలయ కమిటీ వారు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులతో, చిన్నారులతో సరదాగా ముచ్చటించారు. పెద్దల ఆశీస్సులను తీసుకున్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, పాడిపంటలు, పశువులు, పలు కుల వృత్తుల వారు సుభిక్షంగా సమృద్ధిగా ఉండాలని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా రూరల్ మండల అధ్యక్షులు కోసూరి గోపాలకృష్ణ, మండల అల్పకాలిక్ విస్తారక్ చిత్ర పాపారావు, ప్రధాన కార్యదర్శిలు దోసపాటి కళ్యాణ్, గుత్తా నాగేంద్రబాబు, బూత్ అధ్యక్షులు వీసం వెంకటేశ్వర్లు, వెంకట నారాయణ, అర్జున్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాచారం ఆలయంలో ఏసిపి పూజలు

**ఏన్కూరు జూన్ 29 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని నాచారం శ్రీ శ్రీ శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కల్లూరు ఏసీపి రామాను జం గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఏసీపికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారుపద్మావతి అమ్మవారి ఆలయంలో .పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బాదావత్ రవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు

**ఏన్కూరు జూన్ 28(విజయం న్యూస్)**

మండల వ్యాప్తంగా తొలి ఏకాదశి పర్వదిన వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఏన్కూరు, గార్ల ఒడ్డు, టిఎల్ పేట, నాచారం, తిమ్మారావుపేట, హిమాంనగర్ గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తుల పూజలు చేశారు. భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. అభిషేకాలు, అక్షరాభ్యాస తదితర కార్యక్రమాలు జరిగాయి. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

# బీఆర్ఎస్ నేతల్లారా..
# ఖబర్దార్..



- అధికారం ఉందికదా అని అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తే ఊరుకునేదే లేదు
- దమ్ముంటే ఎమ్మెల్యే కందాళ రాజీనామా చేయాలి
- పాలేరు ప్రజలు మేలుకోవాలి..మోసం చేసినోళ్లను తరిమికొట్టాలి
- పోలీసులు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి
- అధికారంలో ఉన్నోళ్లు చెప్పనట్లు తల ఊపి కేసులు పెడితే మూల్యం చెల్లిస్తారు
- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..ఎవరు భయపడొద్దు
- జీళ్ళచెరువు కార్నర్ మీటింగ్‌లో గర్జించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- జీళ్ళచెరువులో జనసందోహం..భట్టికి అడుగడుగున నిరాజనం

## హామిల వర్షం కురిపించిన భట్టి

వేల కొట్ల రూపాయల ఆదాయంతో కూడాని తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తే, సీఎం కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చారని, అవసరమైన పథకాలను వదిలేసి అడ్డగోలుగా సంపాధించే పథకాలను అమలు చేస్తూ రాబోయే ఎన్నికలకు ఖర్చు చేసి ప్రజలను గొర్రెల్లా మార్చేసి కొనుగోలు చేసి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందే విధంగా, ప్రభుత్వ ఫలాలను పేదల అనుభవించే విధంగా చూసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టిం చుకునే నాథుడే లేదని, ప్రజ సమస్యలను గాలికో దిలేశారని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ ప్రభు త్వం వస్తే ప్రజా పరిపాలన, ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ ప్రజలకు అందిస్తామన్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు చేతులు కలిపి ప్రజలపై భారం మోపుతున్నాయని, ఏ వస్తువును చూసిన ధరలతో మండిపోతున్నాయని ఆరోపించారు. ధరలపై నియంత్రణ లేదన్నారు.కాంగ్రెస్ హాయంలో రూ.40 ఉన్న పెట్రోలు ఈ రోజు 100 దాటిందని, రూ.45 ఉన్న నూనే ప్యాకెట్ రూ.100 దాటిందని అన్నారు. పేద ప్రజలు ఏవిధంగా బతకాలో మీరే అర్థం చేసు కోవాలన్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించి, అన్ని వస్తువుల ధరలను ప్రజలకు అందుబాటులోకి తీసుకోస్తామన్నారు. వంట గ్యాస్ రూ.450 నుంచి రూ.1150కి పెరిగిందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 500కే వంటగ్యాస్ ను ఇస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికలకంటే ముందు రూ.1లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒకే సారి రూ2.లక్షలను రుణమాఫీ చేస్తామన్నారు. రైతులను తీవ్ర ఇబ్బందు లు పెడుతున్న ధరణి పథకాన్ని బంగాళాఖాతంలో వేస్తామని, రైతులకు మేలు చేసే మంచి పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఎన్నో అద్భుత పథకాలను ప్రజలకు అందించి ప్రజాస్వామ పద్దతిలో పరిపాలన కొనసాగిస్తామన్నారు.

కూసుమంచి-విజయం న్యూస్)

పాలేరు నియోజకవర్గంలో, ముఖ్యంగా కూసుమంచి మండలంలో బీఆర్ఎస్ నాయకులు అధికారం ఉంది కదా అని ఇష్టాను సారంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై తప్పుడు కేసులు, అక్రమ కేసులు పెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. బీఆర్ఎస్ నేతలను హెచ్చరిస్తున్నా. ఖబర్దార్.. మరో ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది.. మీ సంగతి చూసేందుకు ప్రజానికం సిద్దంగా ఉంది. పోలీసులు అధికార పార్టీ నేతలతో జతకలిసి, తమ విధులను మరిచి పార్టీ కార్యకర్తలకంటే ఎక్కువగా బీఆర్ఎస్ నేతల మాయలో పడి అక్రమ కేసులు బనాయిస్తు కాంగ్రెస్ కార్యకర్తల ఇండ్లకు రాజద్రోహులను అరెస్ట్ చేసినట్లుగా అర్ధరాత్రి ఇండ్లపైకి వెళ్తున్నారు. మహిళలను వేదిస్తున్నారు. ఇక చాలు ఆపకపోతే పోలీసుల సంగతేంటో కూడా ప్రజలే చూసుకుంటారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలేవ్వరు ఆదైర్యపడోద్దని, ఎవరు భయపడోద్దని, మరో ఆరు నెలల్లో అధికారం మనదేనని, మీ అందరికి అండగా ఉంటానని సీఎల్పీనేత భట్టి విక్రమార్క భరోసానిచ్చారు. అదిలాబాద్ జిల్లా పిప్రి గ్రామం నుంచి ప్రారంభమైన పిపుల్స్ మార్చ్ పాదయాత్ర ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలంకు చేరుకోగా 105 రోజు జీళ్ళచెరువు గ్రామానికి చేరుకుంది. దీంతో జీళ్ళచెరువు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు ఘనస్వాగతం పలికారు. వేలాధి మంది కార్యకర్తలు, నాయకులు రోడ్లపైకి వచ్చి భట్టి విక్రమార్కకు ఘనంగా స్వాగతం పలికారు. జనసంద్రం నడుమ పాదయాత్ర కొనసాగింది.. మహిళలు హరతులిచ్చి, తిలకం దిద్ది భట్టి విక్రమార్క పాదయాత్రకు స్వాగతం పలికారు. ఆశీర్వదించారు. ఇక యువత డ్యాన్సులతో సందడి చేశారు. జై భట్టి..జైజై భట్టి, జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో హోరేత్తించారు. ఈ సందర్భంగా జీళ్ళచెరువు సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్



లో జిల్లా నాయకులు పెంద్ర అంజయ్య మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు కార్యకర్తలను బెదిరింపులకు దిగుతున్నారని, వారికి భరోసానివాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. మండలంలో, గ్రామంలో అక్రమాల పుట్ట రోజురోజుకు పెరిగిపోతుందని, ఆ విషయం సమయం వచ్చినప్పుడు కచ్చితంగా లెక్కలతో సహ ప్రజలకు వివరించి ప్రజాస్వామ్యాన్ని కాపాడతామన్నారు. ఆశేష జనం హాజరై భట్టి విక్రమార్కకు స్వాగతం పలికన జీళ్ళచెరువు ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ కోట్లాడి, కోరి తెచ్చుకున్న రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగిపోయిందని, ప్రజా సమస్యలను గాలి కోదిలేసి ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని, రాష్ట్ర ప్రజాసంపద కేసీఆర్ ఇంటి సంపదగా మారిపోయిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆ మూడు తప్ప అన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం నాగార్జున సాగర్, శ్రీశైలంలాంటి మహోన్నత ప్రాజెక్టులను నిర్మాణం చేసి ఖమ్మం జిల్లాకు సాగునీటిని అందించిందని, కానీ తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టులు కాదు కదా కాలువల్లో పూడికలు కూడా తీయలేకపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అద్భుతమైన ప్రాజక్టులను నిర్మాణం చేసి మరింత వ్యవసాయ భూమికి సాగునీటిని అందించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో లక్షలాధి ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి లక్షలాధి మంది నిరుద్యోగులకు, యువతి, యువకులకు ఉద్యోగాలను కల్పించామన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వంహాయంలో పట్టుమని 100 ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ గడిచిన ప్రభుత్వంహాయంలో ఐదు సార్లు డీఎస్సీ, మూడు సార్లు పోలీసు ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి వేలాధి మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. బీఆర్ఎస్ 10ఏళ్ల పరిపాలన ఒక్కటంటే ఒక్క డీఎస్సీ వేయలేదని, నిరుద్యోగులు రోడ్ల వెంట తిరుగాల్సిన దుస్థితిని బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మొదటి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేసి పోస్టులను భర్తి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామన్నారు. ఉద్యోగాలు రాని నిరుద్యోగులకు రూ3.వేల చొప్పున నిరుద్యోగ భ్రుతిని అందిస్తామన్నారు. ప్రకృతి సంపద గుంటలను కూడా వదలకుండా తవ్వేసి అందినకాడికి దండుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కచ్చితంగా అవినీతి అక్రమాలు చేసిన బీఆర్ఎస్ నేతల సంగతేంటో చూస్తామన్నారు. ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఓ చట్టాన్ని తీసుకోస్తామని, అవినీతిరహిత పాలనను అందిస్తామన్నారు.

**- ఎమ్మెల్యే దమ్ముంటే రాజీనామా చేయ్**

పాలేరు నియోజకవర్గ ప్రజలు కష్టపడి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిపిస్తే, ప్రజలకు చెప్పకుండా ధనార్జన కోసం బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి ప్రజల ఆశయాలను నట్టేటా ముంచిన పాలేరు నియోజకవర్గ ద్రోహి అని, ఆయన దమ్ముంటే కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అందించిన పదవిలో ఉంటూ కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతుంటే చూస్తూ ఊరుకుంటామని అనుకుంటున్నారా..? సహించేదేలేదన్నారు. దేవుడి విషయంలో రాజకీయం చేసి గొడవను స్రుష్టించి మండల స్థాయి నాయకులపై అక్రమ కేసులు పెట్టి క్యాంఫ్ ఆపీసుల్లో కండువలు కప్పుతారా..? మీకు సిగ్గుందా..? అని ప్రశ్నించారు. నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే వదిలేది లేదని, మీ డ్రామాలను ప్రజలందరు గమనిస్తున్నారని, సమయం కోసం చూస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ హస్తం గుర్తుపై ఓటేసి మీ సంగతి చూస్తారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానని హామినిచ్చారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేసుకోవాలే తప్ప, రాజకీయం పేరుతో పోలీసులను అడ్డంగా పెట్టుకుని అక్రమ కేసులు పెట్టాలని చూస్తే మా సత్తా ఏంటో కూడా చూపిస్తామన్నారు. కార్యకర్తలు ఎవరు భయపడోద్దన్నారు. ఆరు నెలల్లో కచ్చితంగా ప్రభుత్వం మనదే వస్తుందని, అదైర్య పడకుండా కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకరావాలని కోరారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు కూడా ఆలోచించాలని, మనల్ని మోసం చేసి స్వలాభం కోసం పార్టీ మారి మీ ఓటును కేసీఆర్ కు అమ్మేసిన నాయకులను పాలేరు నియోజకవర్గం నుంచి తరమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దురాప్రసాద్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వంరావు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, రాందాసు నాయక్, పుచ్చకాయల వీరభద్రం, ఎస్సీసెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్, యువ నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, జిల్లా నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, బానోతు వినోదా, బెల్లంకొండ శరత్ గౌడ్, నాగిరెడ్డి రమేష్ రెడ్డి,బొంగా నాయక్, మంచానాయక్, బాసునాయక్, బానోతు హరినాథ్, బొల్లికొండ శ్రీనివాస్, బెల్లంకొండ కిరణ్ కుమార్ గౌడ్, మద్దెల ఉపేందర్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, బీసీసెల్ అధ్యక్షుడు మునుగంటి రాములు, కిసాన్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మాదవ్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లచ్చునాయక్, యువజనకాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఐతగాని ప్రభాకర్, గ్రామ శాఖఅధ్యక్షుడు కత్తి శ్యామ్, వార్డు సభ్యుడు ఐతగాని రంగయ్య, ఐతగాని నాగేశ్వరరావు, కాసాని వెంకన్న,ఐతగాని రంగయ్య, గుమ్మడెల్లి నరేష్, కొండా ప్రసాద్, తమ్మరబోయిన లక్ష్మయ్య, దంతాల శ్రీను, మొక్క ఉపేందర్, టీడీపీ పార్టీ నుంచి గ్రామశాఖ అధ్యక్షుడు పెంద్ర రమేష్, ఐతగాని భూషయ్య, గోపి శంకర్, గోపి రవి తదితరులు హాజరైయ్యారు.